తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్
మిగతాది 8లో

### ఇదండీ..కబురు..


మున్సిపాలిటీల్లో పరిశుభ్రత గురించి స్వయంగా అధికారులు పర్యవేక్షిస్తున్నారు!

సంపుటి : 23 సంచిక : 65 | మంగళవారం ఫిబ్రవరి 18 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



## మీ ఆటలు సాగవు..
### సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కి కవిత కౌంటర్

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:
బీసీ కులగణన అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవపట్టించడానికి మోడీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆమె సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం తిట్టుకుంటూ ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.మోడీ బీసీ అయితేంది కాకపోతేంది రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేంది బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే మా డిమాండ్ అని కవిత అన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి, బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలి. ఇవి చేయకుండా మోడీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలకు ఎందుకు? అని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని తెలంగాణ చాలా రాజకీయ కుట్రలు చూసిందని ఇక ఈ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవవన్నారు.
2లో



## ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

- అక్రమార్కులపై చర్యలకు ఆదేశం
- ఇసుక అక్రమాలపై సిఎం రేవంత్ సమీక్ష

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:
ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు
### క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి
### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17
రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు.
2లో



## ఆ బిల్లుపై మోదీని ఒప్పించే దమ్ముందా..

- మహేశ్ గౌడ్ బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు
- ఈ బిల్లును 9వ షెడ్యూల్ లో పెట్టించే సత్తా బండి సంజయ్ కు ఉందా? అని ప్రశ్నించారు.
- బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ ను ఒప్పించే ధైర్యం బండి సంజయ్ కు ఉందా? అని అడిగారు.

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:
భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా? అని సంజయ్‌ను ప్రశ్నించారు.గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. “బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్? దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది”అని అన్నారు.

## ప్రారంభమైన పెద్దగట్టు జాతర

- ఎటుచూసినా జనసంద్రం...
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు
- ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు
- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



కబురు న్యూస్,సూర్యాపేట,ఫిబ్రవరి17:
శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. ‘ఓ లింగ ఓ లింగా’ నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు
మిగతాది 2లో

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం
### దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు


2లో..

కబురు న్యూస్,గజ్వేల్,ఫిబ్రవరి17:
గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు.



## 15-20 రోజుల్లో SC వర్గీకరణ చట్టం

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:
- మంత్రి దామోదర రాజనర్సింహా 15-20 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించారు.
- చట్టం అమలులోకి వచ్చిన వెంటనే 25 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని పేర్కొన్నారు.
- ఆరు నెలల్లో 90% వర్గీకరణ ప్రక్రియ పూర్తయిందని, రాబోయే సమావేశాల్లో చట్టం చేస్తే వర్గీకరణ పూర్తి అవుతుందన్నారు.
- చట్టం, నిర్ణయాలు సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఉండాలన్నారు.

02


2లో

## తెలంగాణ సమగ్ర వివరాలతో అట్లాస్ బుక్ : భట్టి విక్రమార్క

తెలంగాణ సమగ్ర వివరాలతో అన్ని శాఖల పురోగతికి సంబంధించిన వివరాలతో రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ స్టేట్ స్టాటటికల్ అబ్ స్ట్రాక్ట్ (అట్లాస్ ) పుస్తకాన్ని సచివాలయంలో సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో అన్ని శాఖలకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని పొందుపర్చారు. కీలక రంగాల్లో గణనీయమైన మార్పుల నమోదు, ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో తీసుకున్న నిర్ణయాలతో ఆయా శాఖల్లో గణనీయమైన పురోగతిని సాధించాయి.

### ఫర్ క్యాపిటాలో మూడో స్థానం

తెలంగాణలో 2014-15 నుంచి 2023 -24 వరకు యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (ఏఏజీఆర్) చూస్తే 14శాతంతో జాతీయ తలసరి ఆదాయంతో పోల్చినప్పుడు 8.7% వృద్ధి రేటును సాధించింది.

## ఉమేశ్ హత్యకేసులో ఐదురుగిరి అరెస్ట్: డిసిపి కోటిరెడ్డి

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:


మిగతాది 2లో

## కిడ్నీ రాకెట్ దందా..
### విదేశాలకు పారిపోయిన ప్రధాన నిందితుడు?

కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి17:



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# కిడ్నీ రాకెట్ దందా..

మొదటిపేజీ తరువాయి
సంచలనం సృష్టించిన సరూర్‌నగర్ అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన పవన్ విదేశాలకు పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మూడు వారాలుగా అతడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో.. విదేశాలకు పారిపోయినట్లు గుర్తించిన పోలీసులు అతడి కోసం లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అక్రమ కిడ్నీ మార్పిడి వ్యవహారంలో పవన్ కీలకంగా వ్యవహరించాడు. మరోవైపు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న లక్ష్మణ్ అనే వ్యక్తిని ఇటీవల అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యవహారంలో అతడు మధ్యవర్తిగా ఉంటూ కమీషన్లు దండుకొనే పాత్రలో కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. అంతేకాకుండా పవన్‌కు లక్ష్మణ్ ముఖ్య అనుచరుడిగా ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 11మందిని అరెస్టు చేసిన పోలీసులు వారిని ఒక్కొక్కరిగా కస్టడీకి తీసుకొని విచారిస్తున్నారు. ఇప్పటికే అలకనంద ఆస్పత్రి ఛైర్మన్ సుమంత్, డాక్టర్ అవినాశ్‌ను విచారించిన పోలీసులు తాజాగా.. విశాఖకు చెందిన డాక్టర్ రాజశేఖర్‌ను విచారించారు. రూ.లక్షలు తీసుకొని ఈ అక్రమ కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేసినట్లు గుర్తించి ఇటీవల అతడిని విశాఖలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే, రాజశేఖర్‌ను మూడు రోజుల కస్టడీకి కోర్టు అప్పగించగా.. తొలి రోజైన సోమవారం పోలీసులు విచారించారు. మరో రెండు రోజులు విచారించనున్నారు. కిడ్నీ దాతలకు రూ.5లక్షలు ఇచ్చి గ్రహీతల నుంచి మాత్రం రూ.50 - 55లక్షల వరకు దండుకుంటూ ఈ సొమ్మును వెనకేసుకున్నట్లుగా గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో పవన్ అనే వ్యక్తి కీలకంగా ఉన్నాడు గనక అతడు దొరికితేనే పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్న పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

## సంపాదకీయం

# 'పెన్షన్' పత్రిక



ఆ జ్ఞానము అచట ఉన్నది. పండిన అనుభవాల రాశి పోగుబడి ఉన్నది. వేళ్లకు వయసు వచ్చినది కాని కలానికి కాదు సుమా. విశాలమైన తలపులు చెప్పవలసిన సంగతులు ఒకటా రెండా? మేము విశ్రాంతిలో లేము. అక్షరాల ఆలోచనల్లో ఉన్నాం. గత యాత్రకు కొనసాగింపులో ఉన్నాం. మేము నడవవలసిన దారి తెరిచిన పుటల మీదుగా సాగుతుంది. పాఠకుల మనోరథాల మీదుగా విహరిస్తుంది. ఊహలకు ఊపిరి పోస్తే మాకు ఆయువు. పాత్రలతో సంభాషిస్తే మాకు ఉత్సాహం. మేమెవరమో మీకు తెలుసా? మా లోపల ఏముందో మీకు ఎరుకేనా? 'మా నాన్న అదృష్టవంతుడు. చనిపోయే వరకూ రాస్తూనే ఉన్నాడు. రాసిన దాని కోసం పత్రికలు ఎదురు చూశాయి. ప్రచురించి మర్యాద చేశాయి. ఆయన రచయితగా జీవించి రచయితగా మరణించాడు. నేనూ ఉన్నాను. కథ రాస్తే ఎక్కడ ఇవ్వను. రాయకుండా ఎలా బతకను?' పెన్షనర్ వయసున్న ఒక రచయిత అన్న మాటలు ఇవి. నేటి తెలుగు రాష్ట్రాల్లో యాభైలు దాటి, రచనాశక్తితో ఉన్న వారి ఆవేదనంతటికీ ఈ మాటలు శోచనీయమైన ఆనవాలు.

ఒక రచయిత పరిణతి యాభైల తర్వాతే రచనల్లో వ్యక్తమవుతుంది. అనుభవాల సారము, వాటి బేరీజు, వాటిపై వ్యాఖ్యానం, వాటితో నేటి తరానికి చెప్పవలసిన జాగరూకత, వాటి నమోదు, తద్వారా బలపడే సారస్వత సంపద... ఏ జాతికైనా పెను పెన్నిధి. దురదృష్టం, కాలమహిమ తెలుగు రాష్ట్రాల్లో పత్రికలు కనుమరుగైపోయాయి.

~ాహిత్య పత్రికలు, చిన్న పత్రికలు, వీక్లీలు.... ఎంత రాసినా వేసే మంత్లీలు... బైమంత్లీలు... క్వార్టర్లీలు.... ఏ బస్టాండ్ బడ్డీకొట్టులోనో అందుకునే అపరిచిత పాఠకుడికై వాటి అందుబాటు... ఎక్కడ... ఎక్కడా? 'మీ రచనను ప్రచురణకు స్వీకరించాం' కార్డు ముక్క, దానికి ఫలానా చిత్రకారుడు వేసే గొప్ప బొమ్మ, పోస్టులో పత్రిక అందడం, మరికొన్ని రోజులకు సంబరంగా సంతకం చేసి తీసుకునే పారితోషికపు మనీఆర్డర్... ఎక్కడ... ఎక్కడా? కంప్యూటర్ స్క్రీన్ కో, సెల్‌ఫోన్ కురచదనానికో సంతృప్తి పడే నేటి పాఠకులు ఉండుగాక.

కాని పెద్దలు ఉన్నారు. కాగితపు వాసనను పీల్చి, అక్షరాలను వేళ్లతో తడిమిగాని సంతృప్తి పడని ప్రాణాలున్నాయి. కట్టె కొట్టె తెచ్చేలా కాకుండా, అరచేత్తో లోడేదే లోతు అనుకునే రచయితల్లా కాకుండా, తమ రచనలతో చెరువులనూ, కడలి కెరటాల సంచలనాత్మలనూ సృష్టించిన చేతులు ఉన్నాయి. వారి సంగతి ఏమిటి? వారికేదైనా పెన్షన్ కావాలని ఎవరైనా ఆలోచించారా? 1970%-%90ల మధ్య కాలంలో కథ అంటే కనీసం ఐదారు పేజీలు ఉండేది. పెద్దకథలు ఉండేవి. నవలికలు, సీరియల్ నవలలు, గల్పికలు, ప్రహసనాలు, ఆత్మకథలు, జ్ఞాపకాలు, సంవాదాలు, అనువాదాలు, ఇంటర్వ్యూలు... ఇవన్నీ రాసినవారు, ఇచ్చినవారు ఇంకా ఉన్నారు. జనాభా లెక్కల్లో గల్లంతై పోలేదు. వీరు రాయగా చదివి అభిమానులు అయినవారు ఉన్నారు. బండలై పోలేదు. ఈ రాసే వారు రాయడానికీ... ఈ చదివేవారు అనుసంధానమై చదవడానికీ... అవసరమైన వేదికలే తెలుగునాట లేవు.

ఈ రచయితలకు, పాఠకులకు ఒక పెన్షన్ స్కీమ్ కావాలి. వీరి అనుభవాన్ని, ఆత్మగౌరవాన్ని మన్నిస్తూ వీరి రచనలకు చోటు కల్పించడం కోసం ఒక పథకం కావాలి. కొత్త తరాలతో పోటీ పడుతూ డిజిటల్ క్యూలలో దూరి బుకింగ్ కోసం వీరు చేయి దూర్చరని గ్రహించడం అత్యవసరం. అదొక్కటేనా? పునఃపఠనం సంగతో? ఎంతో రాసి, ఎన్నో క్లాసిక్స్ ఇచ్చిన రచయితలను రీవిజిట్ చేయడానికి ఒక్క కాగితపు పుట ఇంత పెద్ద జాతికి లేకపోవడం విషాదమా, కాదా?

'ఏజ్‌లెస్ ఆథర్స్'... 65 ఏళ్లు ఆపైన వయసున్న వారి రచనలనే క్రమం తప్పకుండా వెలువరించే సంకలనాల వరుస ఇది. 'క్రోన్ : విమెన్ కమింగ్ ఆఫ్ ఏజ్'... ఇది అరవైలు దాటిన స్త్రీల రచనలు ప్రచురించే పత్రిక. 'పాసేజర్'... యాభై ఏళ్ల తర్వాత రాసిన వారివే ఈ పత్రిక వేస్తుంది. 'ఎనభై ఏళ్లు పైబడిన వారు రాయట్లేదే అని చింతించాం. కాని ఇప్పుడు ఆ వయసు వారూ వచ్చి రాస్తున్నందుకు సంతోషంగా ఉంది' అని ఆ పత్రిక పేర్కొంది.

'రీ ఇన్వెన్షన్ ఆఫ్టర్ రిటైర్‌మెంట్'... స్లోగన్‌తో యాభైలు దాటిన రచయితల రచనలు మాత్రమే వేసే పత్రికలు పాశ్చాత్య దేశాల్లో ఉన్నాయి. వారి మానసిక ఆనందానికి అవి అవసరం అని ఆ యా దేశాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఇతర భాషల్లో పత్రికలు సజీవంగా ఉన్నాయి కాబట్టి వారికి ఈ బెడద తెలియదు. తెలుగు సీనియర్స్‌కే సమస్య అంతా! వీరు చదివిన వందల పుస్తకాల నుంచి విలువైన మాటలు చెప్పాలా, వద్దా? వేయిదీపాల మనుషులు వీరు అనే సోయి మనకు ఉందా?

'రాయాలంటే ఎక్కడ రాయాలి' అనుకునే కవులు, రచయితలు, ఆలోచనాపరులు, విమర్శకులు, నాటకకర్తలు, వ్యంగ్య విన్యాసకులు నేడు ఎందరో నిశ్శబ్దంగా ఉన్నారు. లోపలి వెలితితో ఉన్నారు. వీరి సృజన సన్నగిల్లలేదు. మరింత విస్తరణను కోరుకుంటోంది. వీరిని నిర్లిప్తంగా ఉంచడమంటే కనబడని గోడల జైలులో పెట్టడమే! సాంస్కృతిక ఆస్తిపత్రాలు గల్లంతు చేసుకోవడమే.

ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఇద్దరు సంపాదక సిబ్బందితో ఏ రాష్ట్ర సాంస్కృతిక శాఖ అయినా ఏ యూనివర్సిటీ అయినా ఏ బాధ్యత గల్ల సంస్థైనా ప్రతి నెలా 'పెన్షన్ పత్రిక' నడపవచ్చు. పెన్షన్లు వ్యక్తిగత హితానికైతే ఇది సామాజిక హితానికి! అమరావతి, మూసీల ఖర్చులో దీనికై వెచ్చించవలసింది 0.0000001 పైసా.

ఈ కొత్త పెన్షన్ కోసం డిమాండ్ చేద్దాం!

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి
ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు
ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఉమేశ్ హత్యకేసులో ఐదురుగిరి అరెస్ట్: డిసిపి కోటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి
మేడ్చల్‌లో ఆదివారం పట్టపగలు జరిగిన ఉమేశ్ హత్య కేసు వివరాలను డీసీపీ కోటిరెడ్డి వివరించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల నుంచి 2 కత్తులు, 4 ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. 'హతుడు ఉమేశ్‌పై కామారెడ్డి పీఎస్‌లో 14 కేసులు ఉన్నాయి. మద్యానికి బానిసై కుటుంబసభ్యులను వేధించేవాడు. అతడి తీరుతో విసిగిపోయి సోదరుడు రమేశ్ హత్య చేశాడు. నలుగురితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం' అని డీసీపీ తెలిపారు. మేడ్చల్‌లో జాతీయ రహదారి-44పై పట్టపగలు అందరూ చూస్తుండగానే ఉమేశ్‌ను అతని సొంత తమ్ముడు, చిన్నాన్న కుమారుడు వెంటాడి, వేటాడి కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే

## ప్రారంభమైన పెద్దగట్టు జాతర

మొదటిపేజీ తరువాయి
అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

## 15-20 రోజుల్లో SC వర్గీకరణ చట్టం

మొదటిపేజీ తరువాయి
వచ్చే 15-20 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం ( ఫిబ్రవరి 17) హైదరాబాద్?లోని టూరిజం కన్వెన్షన్ హాల్?లో ఎస్సీ వర్గీకరణపై మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో మంత్రి దామోదర రాజనర్సింహ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15-20 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని.. చట్టం వచ్చిన వెంటనే 25 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆరు నెలల్లోనే 90 శాతం వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. రాబోయే సమావేశాల్లోనే చట్టం చేస్తే వర్గీకరణ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు లోబడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మనం చేసేది ప్రజలు గమనించాలని.. మనం గొప్పలు చెప్పుకోవడం కాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఎబీసీడీ కాకుండా.. గ్రూప్స్?లు ఎందుకొచ్చాయని కొందరు ప్రశ్నిస్తున్నారని.. వారి అనుమానాలను నివృత్తి చేస్తామని.. ఆ బాధ్యత మాదని అన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ.

## మీ ఆటలు సాగవు..

మొదటిపేజీ తరువాయి
బీసీ బిడ్డలను మోసం చేయవద్దని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వంకర టింకర మాటలతో ప్రజలను ఆగం చేస్తున్నారు. ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం పరిష్కారం చూపలేదన్నారు.

### మరింత శక్తితో కేసీఆర్ వస్తారు:

తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ ను తలవని గుండె లేదన్నారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆరాధిస్తున్నారన్నారు. అందరి ఆశీర్వాదంతో మరింత శక్తియుక్తులతో కేసీఆర్ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తారు. 14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపిస్తోందని విమర్శించారు.

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు

మొదటిపేజీ తరువాయి
నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

## తెలంగాణ సమగ్ర వివరాలతో అట్లాస్ బుక్ : భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి
ప్రస్తుతం 12.4 శాతంతో, జాతీయ తలసరి ఆదాయంలో 9 శాతం వృద్ధి రేటును సాధించి ఫర్ క్యాపిటాలో మూడో స్థానంలో కొనసాగుతుంది. 2023-24 జీఎస్ జీడీపీలో 7వ స్థానంలో కొనసాగుతుంది.

### వ్యవసాయ రంగంలో గణనీయమైన పెరుగుదల

వ్యవసాయ రంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. మన రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాలతో కలిపి కీలకంగా 4 ఉపరంగాలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా పంటలు, పశువులు, అటవీ లాగింగ్, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాలు ప్రధానమైనవి. దాదాపు 55% మందికి ఇదే ప్రధాన ఉపాధి వనరుగా ఉంది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల నిష్పత్తిని మనం చూస్తే ప్రస్తుత ధరలు స్థిరంగా మెరుగుపడ్డాయి. కాగా, 2014-15లో 16.3% నుంచి 2022-23లో 18.7% స్థూల విలువలో 155.7% పెరుగుదల నమోదైంది. 2023-24లో వరి ఉత్పత్తి 260.88 లక్షల టన్నులకు చేరుకుంది.మినుములు, పప్పుధాన్యాలు వరుసగా 30.33 లక్షల టన్నులు మరియు 3.61 లక్షల టన్నులను అందించాయి. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 207.93 లక్షల టన్నులు గా ఉంది. రూ. 11,581.60 కోట్ల మాఫీతో పంట రుణాల మాఫీ పథకం ద్వారా 16,76,418 మంది రైతులు లబ్ధి పొందారు.

### పెరిగిన పప్పు ధాన్యాల ఉత్పత్తులు

2023-24లో పప్పుధాన్యాల మొత్తం ఉత్పత్తి 3.61 లక్షలు ఉండగా, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలు అత్యధికంగా 19.81%, 14.04%తో రాష్ట్ర ఉత్పత్తులకు సమానంగా ఉన్నాయి. ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తుల్లో ( తృణధాన్యాలు, మిల్లెట్స్)లో 2023-24లో 207.93 లక్షల టన్నులు ఉండగా, నిజామాబాద్, నల్గొంగ జిల్లాల్లో అత్యధికంగా 7.96శాతం, 6.55 శాతంవృద్ధి ఈ రెండు జిల్లాల్లో నమోదైంది. వ్యవసాయ రంగం వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. రైతుల ఆదాయాన్ని పెంచడం, రైతుల సామాజిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు విధానపరమైన కార్యక్రమాలను తీసుకొచ్చింది. ప్రధానంగా సాగునీటి పారుదల వ్యవస్థ, ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి, మార్కెట్ యాక్సెస్, రైతు బీమా పథకాలులాంటివి ఎన్నో ఉన్నాయి.

### ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుసాధించాలంటే ఆరోగ్య రంగం ఎంతో ముఖ్యమైంది. ప్రజారోగ్యం పై సమగ్రంగా దృష్టి సారించడంతో పాటు అందరికీ అందుబాటులోకి నాణ్యమైన వైద్యం, టెక్నాలజీ ఇంటిగ్రేషన్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, మహిళల, పిల్లల పోషకాహార స్థితిపై ప్రధానంగా శ్రద్ధ వహిస్తుంది. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించేదుకు ఆరోగ్యశ్రీ లాంటి కార్యక్రమాలను తీసుకొచ్చింది. ఒక్కో కుటుంబానికి 5 లక్షల నుంచి 10 లక్షల హెల్త్ కవరేజ్ ను అందిస్తుంది. ఈ పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు 3,55,494 మంది వ్యక్తులు ప్రయోజనం పొందారు. అన్ని రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో పాటు వినూత్న కార్యక్రమాలు తీసుకొస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో తీసుకెళ్తుంది. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ప్లానింగ్ డైరెక్టర్ షేక్ మీరా తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన అసెంబ్లీ కన్వీనర్

### - ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం... గుడుగుట్ల శ్రీనివాస్



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మైత్రి రెసిడెన్సి లో సోమవారం బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బాన్సువాడ బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ అభ్యర్థి కొమురయ్యలను భారీ మెజార్టీతో గెలిపించాలని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిశా నిర్దేశం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిరుద్యోగులకు చేసిన మోసాలను క్షేత్రస్థాయిలో పట్టభద్రులను కలిసి వారిని చైతన్యపరిచి బిజెపికి ఓటు వేసే విధంగా కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్, మండలాల అధ్యక్షులు, సున్నం సాయిలు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## బోర్లమ్ గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు వినతి



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
బాన్సువాడ మండలంలోని బోర్లం గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఇటీవల జరిగిన సంఘటన దృష్ట్యా పాఠశాలలో భద్రత ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేదని, 20 సంవత్సరాలుగా ఫిట్నెస్ లేని వాచ్మెన్ విధులు నిర్వహించడం వల్ల విద్యార్థులకు భద్రత కొరవడిందన్నారు. గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తరగతి గదులలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సాయిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 17..**
బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి జైలు శిక్ష ఖరారైనట్లు పట్టణ ఎస్.హెచ్.ఓ. వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన పట్టణానికి చెందిన షేక్ జలాల్, పట్టణంలోని ఆచన్ పల్లిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న మరొక వ్యక్తి పై కేసు నమోదు చేసి ఇరువురిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరు పరచడం జరిగిందన్నారు. పరిశీలించిన న్యాయమూర్తి శేష తల్పసాయి ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని సీఐ తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 17..**
బోధన్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కేసీఆర్ 71వ జన్మదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శక్కర్ నగర్ చౌరస్తాలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధకులని, అలుపెరగని ఉద్యమ రథసారథి అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకోసం అనునిత్యం ఆలోచించే గొప్ప నాయకులు అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెంజర్ గంగారాం, రజాక్, ప్రసాద్, రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, నరేష్ కుమార్, ప్రవీణ్ కుమార్ జాదవ్, అహమ్మద్, సాగర్, నాసిర్, సంజు పటేల్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన ఎన్నారై అశోక్



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
రుద్రూర్ మండలంలోని రాయకుర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కూతురు సనా బేగం కూతురు వివాహానికి సోమవారం కోనేరు శశాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఈశ్వర్, సాయికుమార్, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవూర్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్ మోస్రా ఫిబ్రవరి 17**
మోస్రా మండలంలోని గోవూరు గ్రామంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలోని ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, చరణ్ రెడ్డి,సతీష్, సుధాకర్ చారి ,భీమయ్య, ప్రకాష్, కిరణ్ రెడ్డి,గంగారం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలి.. ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా బాన్సువాడ నియోజకవర్గ పట్టభద్రుల ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి అందించలేదని, ఉద్యోగుల కల్పన కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగులు, పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాగరాజు, అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిటిఎఫ్ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన వేతనాలను అందించాలి..



**కబురు న్యూస్ కామారెడ్డి ఫిబ్రవరి 17**
కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించిన పిటిఎఫ్ లకు రావలసిన 18 నెలల బకాయి వేతనాలను చెల్లించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పిడిఎఫ్ గా విధులు నిర్వహించి 2023 సంవత్సరంలో రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన ఏరియల్స్, 14 నెలల వేతనాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఫాతిమాభి, సర్దార్ ,సరోజన, సాయన్న, నారాయణ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లకు ఒక రోజు జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 17..**
బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు నం. 38/2025, 43/2025, పేకాట కేసులలో పది మందిని సోమవారం న్యాయస్థానంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. విచారించిన న్యాయమూర్తి ఒక్కక్కరికి 1000 రూపాయలు జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు విలువరించారని ఆయన తెలిపారు.

## సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
వర్ని మండలంలోని సేవాలాల్ తండాలో గల భవాని సేవాలాల్ ఆలయ పదవ వార్షికోత్సవ ఉత్సవంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒక వ్యక్తిగా



కాకుండా ఒక వ్యక్తిగా ఎదిగారని, బంజరులకే కాకుండా అన్ని వర్గాల ప్రజల మేలు కోసం పనిచేశారని, ఆయన ఆశయాలను ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు నేమాని బుజ్జి, భారి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దొంగతనం కేసులో ముగ్గురు రిమాండ్...




**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 17..**
దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను రిమాండ్ చేసినట్లు పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన బొమ్మలు అమ్ముకునే వ్యాపారి బచ్చు సింగ్ భాగ్రియా ఈనెల 12న తన డబ్బులు జమ చేయడానికి శక్కర్ నగర్ దగ్గర ఉన్న బ్యాంకుకు వెళ్లాడు. బ్యాంకు మూసి ఉండడంతో తిరిగి వచ్చే దారిలో సాత్ ఫూల్ దగ్గర ముగ్గురు వ్యక్తులు అతనిని పరిచయం చేసుకుని కల్లు తాగారు. అనంతరం కల్లు దుకాణం వెనుకకు తీసుకెళ్లి అతనిని చంపుతామని బెదిరించి, కొట్టి అతని దగ్గర ఉన్న 40,000 రూపాయలను లాక్కొని పారిపోయారు. భాధితుడు తన డబ్బులు ముగ్గురు వ్యక్తులు దొంగిలించారని ఆదివారం ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ దగ్గర అనుమానస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులు రాకాసిపేట్ కు చెందిన మహమ్మద్ షేక్, సయ్యద్ సజ్జద్, రెంజల్ బేస్ ప్రాంతానికి చెందిన షేక్ వసీం లను పట్టుకుని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 10,500 రూపాయలను జప్తు చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

## సమిష్టిగా పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం... కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమిష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసే విజయం సాధించే దిశగా కృషి చేద్దామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. సోమవారం



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భూమిరెడ్డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే నిరుద్యోగులకు ఉద్యోగుల కల్పన చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కైలాస్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఆయా నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న దన్ పాల్



**కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 17 :**
వైశ్యకుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం నగరంలోని ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు,అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్యస్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహామంత్ర పుష్పము,మహదాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా,పెద్ది రాజేందర్ గుప్తా,పెండ్యాల శ్రీనివాస్ గుప్తా,పాల్తి రవికుమార్ గుప్తా,పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 17 :**
నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో



సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మఠం పవన్,బట్టికిరి ఆనంద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

**- ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అంజయ్య...**

**కబురు న్యూస్,నిజామాబాద్ ఫిబ్రవరి 17 :**
కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి,పిఆర్ టియు బలపరిచిన వంగ మహేందర్ రెడ్డి కి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పెంట



అంజయ్య,గౌరవధ్యక్షులు మోతే సాయన్నలు తెలిపారు.ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో రాష్ట్ర శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.ఈ నెల 17న సోమవారం జిల్లాల పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుడు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వంగ మహేందర్ రెడ్డి కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచందర్ గైక్వాడ్, అటోలి భూషణ్, రాష్ట్ర కోశాధికారి సుశీల్ కుమార్,బైండ్ల శ్రీనివాస్,ఎన్ రాజు,సవిత,మమత,సౌందర్య,సంతోష్,ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

# తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కబురు న్యూస్,నిజామాబాద్ ఫిబ్రవరి 17 :**
తమ భూమిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో




సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రమేష్,గజ్జల గంగమణిలు మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ శివారులో 1292సర్వేనెంబర్ లో గల తమ 11 గుంటల భూమిని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని వారు ఆరోపించారు.భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కంచె వేసుకున్నారని,దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని,ఎక్కడికి వెళ్లినా నన్నెవరూ ఏం చేయలేరని అన్నారు.తమకు అతని నుండి ప్రాణహాని ఉందని,ఉన్నతాధికారులు శ్రీనివాస్ రెడ్డి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్

**కబురు న్యూస్ కామారెడ్డి, ఫిబ్రవరి 17**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు సమస్యలపై ప్రజావాణిలో 58 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తమ శాఖలకు సంబంధించిన పనులను అందిత్యం పర్యవేక్షించాలని, తహసిల్దార్లు ఎల్ఆర్ఎస్ ధరణి వంటి వాటిని పరిశీలించాలని, మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, పరిశుద్ధం నర్సరీ మొక్కల పెంపకం పై సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖ అధికారులు రీసైన్డర్స్ ఇవ్వాలని సూచించారు . సమగ్ర ఇంటింటి



కుటుంబసభ్యులు పాల్గొని కుటుంబాల వివరాలు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, మండల అభివృద్ధి కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చని, ఏమైనా సందేహాలు ఉంటే 040-21111111 టోల్ ఫ్రీ నెంబర్ కు



చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, సీఈవో చందర్ నాయక్, ఎక్సైజ్ జిల్లా అధికారి హనుమంతరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**- దేశానికే రాష్ట్రాన్ని దిక్సూచిగా మార్చిన మహానాయకుడు కేసీఆర్... మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్**

**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**

బాన్సువాడ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ శివారులో గల వెంకటేశ్వర ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

**బాన్సువాడలో పండగల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

బాన్సువాడ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో







కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడమే కాకుండా దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పరిచిన మహానాయకుడు కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహా నాయకుని



పుట్టినరోజున కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.అనంతరం మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, పార్టీ కార్యాలయ ఆవరణలో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోచి గణేష్, సాయిబాబా, చాకలి సాయిలు,రమేష్ యాదవ్, నర్సింలుగౌడ్, శ్రీను, ఆనంద్ గౌడ్, సంజీవ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దాం

**- సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర సభ్యులు రామచంద్రన్,రమ...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 17 :**
ఆదర్శ కమ్యూనిస్టు,సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు.ముందుగా పార్టీ శ్రేణులు కామ్రేడ్ యాదగిరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు.ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్,కే.రమ లు మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి,జీవితాంతం విప్లవోద్యమమే జీవితంగా,ఆదర్శవంతంగా బ్రతికిన కామ్రేడ్ యాదగిరన్న కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శమన్నారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా దాదాపు 33 ఏళ్లుగా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా నాలుగు దశాబ్దాలకు పైగా జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు.




అలుపెరుగని,చెక్కుచెదరని దృఢవిశ్వాసంతో ప్రజాపంథా రాజకీయ అవగాహన వెనుక నిలబడ్డ కామ్రేడ్ యాదగిరన్న అంకితభావ జీవితం ఎంతో ఆదర్శవంతమైందన్నారు. జీవితాంతం ఆదర్శంగా నిలిచి,మరణించిన తర్వాత కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తమ శరీరాన్ని,మరొకరి చూపు కోసం తన నేత్రాలను దానంచేశారన్నారు.కామ్రేడ్ యాదగిరన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర వహించాడన్నారు.ఎమర్జెన్సీ సమయంలో పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలివేసి,రహస్య జీవితానికి వెళ్ళాడన్నారు.ఉద్యమమే వృత్తిగా,ప్రవృత్తిగా ఆదర్శ కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ కర్నాటి యాదగిరన్నకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదన్నారు.కామ్రేడ్ యాదగిరన్న త్యాగపూరిత ధైర్య సాహసాల జీవితాన్ని గుర్తు చేసుకొని,ఆ త్యాగాల తరపు వారసత్వాన్ని నిలుపుటకు కృషి చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.అరుణోదయ కళాకారులు తమ పాటలతో నివాళి అర్పించారు.ఈ సంతాప సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నరేందర్,పి.రామకృష్ణ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్,నగర కార్యదర్శి ఎం.సుధాకర్,జిల్లా నాయకులు గంగాధర్,ముత్తెన్న,సాయన్న,మల్లేష్,సురేష్,కిషన్,సత్తెక్క,డి.కిషన్,రమేష్,మురళి,వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు కార్మికులు రైతులు రైతుకూలీలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా





- ఎంపీ ధర్మపురి అరవింద్...

కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 17 :
ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఎంపీ ధర్మపురి అరవింద్ జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు.జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ ను జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు.సుభాష్ నగర్ లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు.ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వరుస మరణాలు బాధాకర మన్నారు.అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటున్నానని ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు.ఎంపీని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులురామకృష్ణ శేఖర్ఆర్గనైజింగ్ కార్యదర్శి మోహన్ సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్, ప్రసాద్ శ్రీనివాస్,దేవీదాస్,సుదర్శన్ ఆంజనేయులు,అహ్మద్,భూపతి తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు

- పథకాల ఆలస్యానికి కేసీఆరే కారణం...
- రాష్ట్ర ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు...

కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 17 :



కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక దుర్భర పరిస్థితుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలిస్తున్నామని, ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.కేసీఆర్ అవినీతి అప్రజాస్వామిక రాచరిక కుటుంబ పాలనను చూసి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు.జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని చెప్పారు. తెలంగాణ కు కేంద్రం చేస్తున్న అన్యాయం తెలియాలంటే కాంగ్రెస్ కు పట్టబద్రులు ఓటేయాలని కోరారు. కులగణన సర్వే పక్కాగా జరిగిందని, సర్వేలో పాల్గొనని వారి కోసం రీ సర్వే చేస్తున్నామన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేకు చట్టరూపం ఇవ్వలేదని, ఇప్పుడు మేము చేసిన సర్వేకు చట్ట బద్ధత కల్పించామన్నారు. రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో కులగణనను ఆదర్శంగా తీసుకొని కేంద్రం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన రాహుల్ గాంధీ కుటుంబ కులం మతం గురించి మాట్లాడడం అర్థరహితమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పీఎం పదవి తీసుకోకుండా రాహుల్ , సోనియాలు పదవీత్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వైశాక్షి సంతోష్,నియోజకవర్గ ఇన్చార్జులు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న పోచారం





కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17
వర్ని మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలో సేవాలాల్ భవాని మాత ఆలయ వార్షికోత్సవ ఉత్సవానికి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆలయ విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న పోచారం బీర్కూరు మండలంలోని బరంజరిగి గ్రామంలో పరమేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవ జిల్లా అధ్యక్షులు బధ్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల, పీర్యానాయక్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బీజేపీతో ఒరిగిందేమీ లేదు

- బీజేపీ,బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం...
- రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ లేదు...
- మంత్రి జూపల్లి కృష్ణారావు...



నిరుద్యోగులను మోసం చేసేవి బీఆర్ఎస్,బీజేపీ పార్టీలని జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యనించారు.జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు.బీజేపీ,బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ పోటీ చేయట్లేదని విమర్శించారు.ఓటమి తప్పదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదన్నారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు బీసీ కుల గణనపై విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.తెలంగాణకు బీజేపీతో ఒరిగింది ఏమీ లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యం కావటానికి బీజేపీ ప్రధాన కారణమన్నారు.బీజేపీ పార్టీ కేవలం మతాన్ని రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుతోందన్నారు.త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ పార్టీకి లేదన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే,సుదర్శన్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఎలారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,మా జీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్ చార్జి వినయ్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ హోటళ్ళ నిర్వాహణ కోసం ఎమ్మెల్యేకు వినతి



కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 17 :
నిజామాబాద్ నగరంలో హోటళ్ళ నిర్వాహణ కోసం రాత్రి 12 గంటల వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ హోటల్, రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ నగరంలో రాత్రి 10:30కే హోటళ్ళను, రెస్టారెంట్లను మూసివేయాలని వచ్చిన ఉత్తర్వుల వల్ల తమ వ్యాపారం దెబ్బతింటుందని వారు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లేకుండాపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల ప్రకారం అధికార యంత్రాంగం చేపట్టిన చర్యల విషయంలో పునరాలోచన చేయాలని కోరారు. నగరంలో శాంతిభద్రతల విషయంలో ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో హోటళ్ళను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచే విషయంపై అధికార యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికార యంత్రాంగంతో మాట్లాడి హోటళ్ళ నిర్వాహణ సమయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు అక్బర్ ఆలీ, ప్రధానకార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి సుమన్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ ఆలీ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే పోచారంపై మంత్రి జూపల్లికి ఫిర్యాదు చేసిన ఏనుగు వర్గీయులు



కబురు న్యూస్ నిజామాబాద్ ఫిబ్రవరి 17
బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గ పోరు మరింత ఎక్కువైంది. ఇటీవల మోస్రా మండల కేంద్రంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు కార్యకర్తల సమావేశం పెట్టుకుంటే వారిపై పోలీసులు 28 మందిపై వర్ని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారని దీనికంతటికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కారణమని ఏనుగు రవీందర్ రెడ్డి వారికి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి విచ్చేసిన మంత్రి జూపల్లికి ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు తాము కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేసిన వారికి తాము గెలిపించుకున్న ప్రభుత్వంలోనే కేసులు చేయించడం వల్ల తీవ్ర ఆవేదనకు గురవుతున్నామని వారు మంత్రి ముందు వాపోయారు. ఇట్టి విషయమై కేసు యొక్క వివరాలను తెలుసుకుంటానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యే పోచారం అణచివేస్తున్నారని కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

# సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన జరిపిన కలెక్టర్




కబురు న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 17 :
అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు,వసతి గృహ సముదాయం కోసం మెండోరా మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చెందిన స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు,అనుకూల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు.25 ఎకరాల స్థలం అవసరం ఉన్నందున,సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని మెండోరా తహసీల్దార్ సి. సంతోష్ రెడ్డిని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్.ఐ వేణుగోపాల్,సర్వేయర్ మమత,సంబంధిత అధికారులు ఉన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థలో వార్డ్, నీటి సరఫరా అధికారులతో సమీక్షా సమావేశం...

**- నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండ చూడాలి.**

**- సుమారు కోటి రూపాయల వ్యయంతో వేసవి కార్యచరణ ప్రణాళిక.**

**జపెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఏ సి )జె. అరుణశ్రీ.**



**కబురు న్యూస్, రామగుండం ఫిబ్రవరి, 17:**
ఈ వేసవి కాలంలో నీటి కొరతకు సంబందించి ఎలాంటి ఫిర్యాదు రాకుండా మరింత మెరుగ్గా సేవలందించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం వార్డు అధికారులు , నీటి సరఫరా విభాగం అధికారులు , సిబ్బందితో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో వేసవి కార్యాచరణ ప్రణాళికా అమలు చేస్తున్న నేపధ్యంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికీ పైప్ లైన్ ద్వారా తగినంత నీటి సరఫరా జరగాలని అన్నారు. నీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీలను యుద్ద ప్రాతిపాదికన అరికట్టాలని అన్నారు. పైప్ లైన్ల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి జాబితా తయారు చేసి సమర్పిస్తే తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. నీటి సరఫరాలో ఏ సమస్య వచ్చినా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. నల్లా బిల్లుల బకాయలు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన నేపధ్యంలో లైన్ మెన్లు , బిల్ కలెక్టర్ లు వార్డు అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోజువారీ లక్ష్యం ప్రకారం తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. వినియోగదారులు కూడా ఇంటి ముందుకు వచ్చే బిల్ కలెక్టర్ కు లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లో నల్లా బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. బిల్లులు చెల్లించని వారి నల్లా కనెక్షన్ తొలగించడం జరుగుతుందని అన్నారు. నూరు శాతం మెరుగైన నీటి సరఫరా అందించడంతో పాటు నూరు శాతం నల్లా బిల్లుల బకాయలు కూడా వసూలు చేసేందుకు వార్డు అధికారులు , నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు , సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ ఇ హన్మంతు నాయక్ , శాంతి స్వరూప్ , షాభాజ్ , జమీల్ , ఎ ఇ లు తేజస్విని , మీర్ , టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**కబురు న్యూస్, ఎండపల్లి ఫిబ్రవరి 17:**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి మహేష్ గౌడ్(30) గత నాల్గు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందరు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు సోమవారం రోజున కొత్తపేట గ్రామంలో వారి నివాసానికి వెళ్లి మృతుడు మహేష్ గౌడ్ సతీమణి మౌనిక మరియు వారి బాబాయ్ లు తాళ్లపల్లి పరుశు రాం గౌడ్ ,మల్లేషం గౌడ్,మృతుని మామా గురువయ్య గౌడ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మహేష్ గౌడ్ చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేష్ గౌడ్ తల్లి,చెల్లి గత 15 సంవత్సరాల క్రితం మంచిర్యాల జిల్లా లక్షేట్ పేట సమీపంలో ఎల్లారం వద్ద రోడ్డు ప్రమాదంలో మహేష్ గౌడ్ తల్లి రాజవ్వ,చెల్లి మనీషా మృతి చెందారు. దీంతో కుటుంబం లోని మహేష్ వారి తండ్రి చంద్రయ్య గౌడ్ దుఃఖ సముద్రంలో మునిగిపోయారు.వారు మృతి చెందిన ఐదు సంవత్సరాల తర్వాత మహేష్ గౌడ్ తండ్రి చంద్రయ్య ఆకస్మిక మృతి చెందారు.దీంతో కుటుంబంలో ఉన్న ఒకే ఒక్కడు మహేష్ గౌడ్ గత నాల్గు నెలలు గా అనారోగ్యంతో హైదరాబాద్, కరీంనగర్ హాస్పిటల్స్ లో చికిత్స పొంది వారి నివాసానికి వచ్చారు.అయ్యే కుటుంబంలో ఉన్న ఒకే ఒక్కడు ఆరోగ్యంతో క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు ఆనందంగా ఉన్నారు.. ఆ ఆనందం కాస్త వారిని దుఃఖ సముద్రంలో మునిగిపోయేలా చేసింది.శు క్రవారం తెల్లవారుజామున మహేష్ గౌడ్ కు వాంతులు కావడంతో వెంటనే వారి బంధువులు కరీంనగర్ హాస్పిటల్ తీసుకొని వెళ్తుండగా మహేష్ గౌడ్ మృతి చెందారు..దీంతో ఉన్న ఒకే ఒక్కడు కూడా మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మహేష్ గౌడ్ మృతి వార్త తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ రోజు పరామర్శించిన వారిలో గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి లింగయ్య గౌడ్, పాకాల రాజయ్య గౌడ్,నాగుల రాజేశం గౌడ్,గుమ్మడి సత్యం గౌడ్,తోడేటి మురళీ గౌడ్,నాడెం శ్రీనివాస్ గౌడ్,గాజుల చంద్రయ్య గౌడ్,గుమ్మడి లక్ష్మణ్ గౌడ్,బొంగని సత్యం గౌడ్, బొమ్మగాని తిరుపతి గౌడ్,బైరి సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల నరేష్ గౌడ్,బాలసాని చంద్రమౌళి గౌడ్,సురేందర్ గౌడ్ ఉన్నారు.

# పసుపు క్వింటాలుకు రూ.15వేలు గిట్టుబాటు ధరను కల్పించాలి .

**....తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్.**



**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 17.**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు క్వింటాలుకు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించి ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో సోమవారంనాడు విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులుకన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పసుపు దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మానసిక ఆవేదనకు గురవు తుండగా దానికి తోడు ప్రస్తుత మార్కెట్లో క్వింటాలుకు సగటు ధర రూ.7వేల నుండి 10,800 రుపాయల వరకు దాటని పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. చెమటోడ్చి పండించిన పసుపు పంటకు మార్కెట్లో ఆశించిన ధర అందని ద్రాక్షగానే మిగిలి పోయిందనీ, పెట్టుబడి కూడా రాని దయనీయ పరిస్థితులతో రైతులుకొట్టుమిట్టాడుతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకో వాలని అన్నారు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు రాకపోగా అప్పులే మిగులు తున్నందున పసుపు పంట సాగు నుండి రైతులు తప్పు కునే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్ను ముక్క అయినందున అలాంటి రైతు కష్టాలపాలు అయితే దేశం కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతు సమస్యలను పరిష్క రించాల్సిన ప్రభుత్వాలు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తూ కనీస గిట్టుబాటు ధర ఇవ్వ కుండా రైతులతో చెలగాట మాడుతోందని ధ్వజమెత్తారు. పసుపు రైతులు ఒకవైపు దిగు బడి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతుంటే కొందరు దళారులు నిట్టనిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర లేక ప్రతి ఏడాది ఏడాదికి సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గు తోందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని పసుపు పంటకు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించేలా చర్యలు తీసుకోని పసుపు రైతులను ఆదుకోని న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు ఐక్యవేదిక నాయకులు కొండ రవీందర్, రాధారపు దేవదాస్, తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**కబురు న్యూస్, కోరుట్ల ఫిబ్రవరి 17 :**




ఆర్బిఐ సహకారంతో విద్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మేడిపల్లి సీఎఫ్ ఎల్ సెంటర్ వారిచే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎన్ సీ ఎఫ్ ఈ (నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ )వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పై కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పిల్లలకి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మేడిపల్లి విద్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్, విద్యాలక్ష్మి పోర్టల్,సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్ట్,సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్పి ఎస్ వాత్సల్య, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పీఎంఈజిపి తదితర అంశాల పట్ల వీడియోల రూపంలో చూపించి వివరించినందుకు గాను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్స్ మేడిపల్లి సీఎఫ్ ఎల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్, మహేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్ లు నిబంధనలు పాటించక పోతే చర్యలు తప్పవు....

**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**కబురు న్యూస్,జగిత్యాల ఫిబ్రవరి17**




జగిత్యాల జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని, రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్నప్పుడు ఇచ్చిన వైద్యుల మరియు సహాయ సిబ్బంది యొక్క పేర్లు మాత్రమే ఉండాలని ఎవరైనా సిబ్బంది వెళ్ళిపోయినా కొత్తవారు వచ్చిన మళ్లీ నమోదు చేయించుకున్న తర్వాతే వారి సేవలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్స్ లో అందిస్తున్న సేవలకు టారిఫ్ బోర్డ్స్ ను తెలిపే విధంగా హాల్లో ప్రదర్శించవలెనని సూచించారు. అర్హత లేని వైద్యులను నియమించుకోరాదని తెలంగాణ మెడికల్ బోర్డు కౌన్సిల్లో తప్పనిసరిగా నమోదయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు కటు కం భూమేశ్వర్, తరాల శంకర్ ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ,హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వండి బీజేపీ నేతల విస్తృత ప్రచారం...



**కబురు న్యూస్, గన్నేరువరం ఫిబ్రవరి 17**
కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గన్నేరువరం మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను కలిసి బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలను శాసనసభలో వినిపించడానికి అంజిరెడ్డికి మద్దతివ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం బీజేపీతోనే సాధ్యమని, బీజేపీ బలపర్చిన అభ్యర్థికి ఓటువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ ఏలేటి చంద్ర రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మండల్ ఇంచార్జి పుల్లెల రాము, మచ్చ బాలరాజు, బీజేవైఎం నాయకులు వినయ్, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డి 8 ఉపకాలువకు మరమ్మతు పనులు పూర్తి

**-వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..**



**కబురు న్యూస్, గన్నేరువరం పీబ్రవరి17**
కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ సమీపంలో రైతుల పంట పొలాల సాగునీటి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి- 8 ఉపకాలువ దట్టమైన చెట్లు, చేమల మొలిచి పూర్తిగా ఎండిపోవడంతో రైతులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి జేసీబీ ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలను, పేరుకు పోయిన మట్టిని జేసీబీ సహాయంతో తీసీవేయించడం జరిగింది. దీనికి సహకరించిన గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి కి, ఎమ్మెల్యే కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు జాలి లింగారెడ్డి, మహేశ్, కొలుపుల వేణు, జాలి నరేష్, సాయి, కుమ్మరి కనుకయ్య, రామంచ రాజయ్య, తాళ్లపెల్లి కొమురయ్య, వేదిర అంజయ్య, నితిన్, మహేష్ లు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సుజిత్ రావు.



**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 17.**
మెట్ పల్లి పట్టణం హనుమాన్ నగర్ లో అవుట్ల లక్ష్మణ్ (మేనేజ్ మెంట్ సాయి శ్రీనివాస హాస్పిటల్) గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో టీ పీసీసీ డెలిగేట్ సుజిత్ రావు సోమవారం పాల్గొన్నారు. సుజిత్ రావు తో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,ఎండీ జాఫర్,ఇప్పపల్లి గణేష్,మెట్ పల్లి ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**కబురు న్యూస్, నిజాంపేట్**
నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం రోజున గ్రామ శివాలయ కమిటీ ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవంలో భాగంగా గణపతి శ్రీ ధనలక్ష్మి విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో శివాలయ వారోత్సవాలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుపుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో , రమేష్, రవి, రమేష్, మహేందర్, అంజయ్య, రాజు, ఆకుల రాజు, సిద్ధ రాములు గౌడ్, నాగరాజు, బుచ్చయ్య, చారి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**కబురు న్యూస్, గన్నేరువరం ఫిబ్రవరి 17**
మండల కేంద్రం గన్నేరువరంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ముఖ్య పాత్ర వహించారని, 10 ఏళ్ల పాలనలో తెలంగాణను సస్యశ్యామలం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లెల లక్ష్మణ్, నేత సుధాకర్, గొల్లపల్లి రవి, బొడ్డు బాలయ్య, సంధవేని ప్రశాంత్, సమ్మెట అనిల్, కొట్టే భూమయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో ఓబిసి విభాగం విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న జి రవి ముదిరాజ్

జి రవి ముదిరాజ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు.

కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 17






టీపీసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షులు మరియు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యములో సోమవారం రోజు తెలంగాణ గాంధీ భవన్ లో టీపీసీసీ ఓబిసి విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశనికి అల్ ఇండియా ఓబీసీ అధ్యక్షులు మరియు టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అలాగే తెలంగాణ రాష్ట ఓబీసీ విభాగం కర్య వర్గా సభ్యులు నాయకులు అన్ని జిల్లాల అధ్యక్షులు జిల్లా నాయకులు మరియు మండల మున్సిపల్ అధ్యక్ష్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోనడం జరిగింది,

# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య

- యూనియన్లకు అతీతంగా నిర్ణయం తీసుకున్న జర్నలిస్టులు
- ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్ నియామకం.

కబురు న్యూస్, కూకట్ పల్లి ఫిబ్రవరి 17



కూకట్ పల్లి ప్రజా వెలుగు ఫిబ్రవరి 17 కూకట్ పల్లిలో పనిచేసే జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. యూనియన్ కి సంబంధించి గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి,కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్ తో నూతన కార్యవర్గం ఏర్పడిందని వారు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు దీనితో ఆయన వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

కబురు న్యూస్, లక్షెట్టిపేట ఫిబ్రవరి 17





పట్టణంలోని గోదావరిరోడ్డు కొత్త ప్లాట్స్ లో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భార్య లకావత్ రాజకుమారి అనే 40సంవత్సరాల మహిళను తన భర్త గణేష్ సిమెంటు ఇటుక, బండరాయితో కొట్టి చంపాడని ఆదివారం ఎస్సై సతీష్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు రోజు మద్యం తాగి భార్యకు ఇతరులతో అక్రమ సంబంధం ఉందని కొడుతూ, తిడుతూ, చంపుతానని బెదిరించేవాడు. అదే క్రమంలో నిన్న రాత్రి భార్యతో గొడవప పడ్డాడు. తన భార్య ఈరోజు ఉదయం 3.30గంటలకు బాత్రూమ్ కు వెళ్లగా వెనకాలే వెళ్లి బాత్రూంలో సిమెంట్ ఇటుక బండరాయితో తలపై కొట్టి చంపారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. తల్లి బుఖ్య రేణుకాబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# హత్నూర మండలం పన్యాల గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

- .ప్రజల పై మల్లన్న స్వామి దీవెనలు ఉండాలి..
- .జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం: నీలం మధు ముదిరాజ్..
- .హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం..

కబురు న్యూస్, దినపత్రిక ఫిబ్రవరి 17:





మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
సోమవారం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లతో కలిసి ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకర్రే కృష్ణ,మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, హకీమ్,ఆంజనేయులు,మందీప్,పెద్దగొల్ల మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, జాతర నిర్వాహకులు,

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కబురు న్యూస్, లక్షెట్టిపేట ఫిబ్రవరి 17



లక్షెట్టిపేట: ఎన్నో అవమానాలను ఎదుర్కొని తెలంగాణ ప్రజలను ఏకం చేసి మహా ఉద్యమాన్ని నడిపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ లో కేసీఆర్ జన్మదిన సంబరాలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన నాయకులతో కలిసి మాట్లాడుతూ.. రైతులతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే పాటు బడ్డారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. అలాంటి మహా నేతకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బతకాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్, చాతరాజు రాజన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి టి.యూ. డబ్ల్యు. జే యూనియన్ లో ఒంటెద్దు పోకడ...

- సభ్యులకు తెలియకుండా కమిటీ ఏర్పాటు.
- నూతన కార్యవర్గాన్ని చూసి కంగుతిన్న యూనియన్ జర్నలిస్టులు.
- కార్యవర్గ సమావేశం లేకుండానే నూతన కమిటీ నియామకం.

కబురు న్యూస్, కూకట్ పల్లి ఫిబ్రవరి 17



కూకట్ పల్లి నియోజకవర్గం లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ప్రకటించిందంటూ పలువురు సభ్యులు తప్పుడు ప్రచారాలు చేయడం పట్ల యూనియన్ సభ్యులు తీవ్ర విమర్శలు వెల్లువెత్తారు. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ ఎన్నికయ్యారు అంటూ ప్రచారం చేస్తున్నారు అని ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ కి అందజేయడంతో యూనియన్ కి సంబంధించి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు తెలియజేశారు.

## సభ్యులకు సమాచారం ఇవ్వకుండా...

కూకట్ పల్లి యూనియన్ కు సంబంధించి సభ్యులుగా ఉన్న వారికి ఎలాంటి సమాచారం లేకుండా నలుగురు కలిసి రాష్ట్ర నేతలను కలిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యామని తెలియజేయడం పట్ల ఆంతర్యం ఏమిటి అని యూనియన్ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కూకట్ పల్లి లో పనిచేసే ప్రతి విలేకరులకు సమాచారం ఇవ్వడంతోపాటు యూనియన్ తరపున మీటింగ్ ఏర్పాటు చేసి అందులో పోటీ చేసిన వారికి మాత్రమే పదవులను కేటాయించాలని రాష్ట్ర నాయకత్వాన్ని యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు .

## వారం రోజుల్లో నూతన కమిటీ నియామకం...

టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ను కూకట్ పల్లి యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి యూనియన్ లో జరుగుతున్న పలు అంశాలను వారికి వివరించారు. కొంతమంది యూనియన్ సభ్యులు మోసపూరితంగా వ్యవహరించి తాము ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నాయకులం అంటూ రాష్ట్ర నాయకుల వద్దకు వచ్చి నియామక పత్రాలు అందుకున్నారని వీటి పైన వెంటనే విచారణ జరిపించాలని యూనియన్ సభ్యులు అలం నారాయణను కోరారు. దీనిపైన స్పందించిన ఆయన యూనియన్ వ్యవహారానికి సంబంధించి ఎవరు కూడా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటుకు తానే ముందుకు వస్తానని తెలియజేసినట్లు వారు ప్రకటించారు. వారం రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి నూతన కార్యవర్గ నియామకంతో పాటు ప్రతి సభ్యుడుతో తాను చర్చించిన తర్వాతే నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఎవరైతే కమిటీ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యామని చెప్తున్నారు వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల యూనియన్ కు సంబంధించి తాము అధ్యక్షులుగా ఎన్నికయ్యామంటూ నియామక పత్రం అందుకున్న వాటిని రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్ పల్లి అధ్యక్షుడు చేగురి మహేందర్ తెలియజేయడంతో వెంటనే ఆ నియామకాన్ని రద్దు చేసినట్లు అల్లం నారాయణ ప్రకటించారని మహేందర్ తెలియజేశారు. యూనియన్ విషయంలో ఎటువంటి ప్రచారాలు నమ్మవద్దని త్వరలోనే నూతన కమిటీ నియామకం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిజ్ఞాస రాష్ట స్థాయి ప్రదర్శనకు లక్షేట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక




కబురు న్యూస్,ఫిబ్రవరి 17

లక్షెట్టిపేట: కళాశాల విద్యా కమీషనర్ గారు డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరిశోధన విలువలు పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ లో లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలుగు మరియు గణితం విభాగాల నుండి పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి. మొదట విద్యార్థులు ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టును సిద్ధం చేసి పి. పి. టి. ద్వారా వివరిస్తున్న వీడియోలను రాష్ట్ర స్థాయి సెలక్షన్ కమిటీకి పంపగా తెలుగు గణితం ఉత్తమ ప్రాజెక్టు లుగా ఎంపికయ్యాయి. కాగా ఎంపికైన ప్రాజెక్టులు వచ్చేనెల రాష్ట్ర స్థాయిలో యూనివర్సిటీ ప్రొఫెసర్ల ముందు ప్రదర్శించ వలసిఉంటుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. సంతోష్ మహాత్మా జిజ్ఞాస కో ఆర్డినేటర్ జాడి శంకరయ్య విద్యార్థులను అభినందించారు. కాగా తెలుగు ప్రాజెక్ట్ కి అధ్యాపకుడు డా తన్నీరు సురేష్ గణిత ప్రాజెక్ట్ కు అద్యాపకురాలు స్వప్న సూపర్ వైజర్లుగా వ్యవహరించారు. విద్యార్థులు శైలజ, విజయ్, శ్రీనివాస్, లక్ష్మి, తిరుపతమ్మ, తెలుగు సాయి , వర్షిణి, రజని, లక్ష్మి, శ్రీనాథ్ లు గణితం ప్రాజెక్ట్ లను తయారు చేసారు. ప్రాజెక్టు విద్యార్థులకు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ప్రేమ కుమార్.

కబురు న్యూస్, కూకట్ పల్లి ఫిబ్రవరి 17



కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభాకర్ రెడ్డి నగర్ లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సాగర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి, లక్ష్మీ గణపతి, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ ఆదిత్య నవగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో తనను ఆహ్వానించి పాలుపంచుకునే విధంగా చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు బోగాది వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్ , అడబాల షణ్ముఖ,బలిజేపల్లి శంకర్రావు . బిజెపి నాయకులు బూరుగుపల్లె రామ్మోహన్ , సతీష్ గౌడ్ , కాలనీ జనరల్ సెక్రెటరీ దత్తు , వెంకటేష్ ,పవన్ , తదితరులు పాల్గొన్నారు

కబురు KABURU TELUGU DAILY
మంగళవారం ఫిబ్రవరి 18 2025



# భాగ్యశ్రీ బోర్సేకి మరో బంపర్ ఆఫర్..

## స్టార్ హీరో సరసన ఛాన్స్!

కబురు సినిమా ఫిబ్రవరి17:

'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తన డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే . ఆ సినిమా తర్వాత ఈ బ్యూటీ వరుస ఆఫర్లు అందుకుంటూ అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా భాగ్యశ్రీ ఓ బంపర్ ఆఫర్ అందుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ స్టార్ హీరో సూర్య సరసన ఓ సినిమాలో నటించనున్నట్లు కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా రానున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా భాగ్యశ్రీని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపారని ఈ ప్రాజెక్ట్‌కు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ఏడాది మే నెలలో దీని షూటింగ్ ప్రారంభించనున్నారట సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ సినిమా రానుందని జీవీ ప్రకాశ్ దీనికి సంగీతం అందించనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రానున్నరోజుల్లో భాగ్యశ్రీ బిజీ హీరోయిన్‌గా మారడం



ఖాయమంటున్నారు అభిమానులు.ఇప్పటికే భాగ్యశ్రీ చేతిలో వరుస సినిమాలు ఉన్నాయి. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'కాంత' . ఇందులో దుల్కర్ సరసన భాగ్యశ్రీ కనిపించనున్నారు. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ నిర్మాతలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. మహేశ్ దర్శకత్వంలో యంగ్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీ నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. వీటితో పాటు విజయ్ దేవరకొండ-గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో రానున్న 'కింగ్‌డమ్'లో ఈమెను ఎంపిక చేసినట్లు సమాచారం.

# ఆర్‌సీ16ని నెక్ట్స్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు

కబురు సినిమా ఫిబ్రవరి17:


అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్స్ట్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా

## - సాయిపల్లవి

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.



# మరో ఘనతను

## దక్కించుకున్న అలియాభట్

కబురు సినిమా ఫిబ్రవరి17:

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.





# రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో

## దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

కబురు సినిమా ఫిబ్రవరి17:

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com